**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.04-01-2018.**

# <u>పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన నిందితులకు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 2009వ సంవత్సరంలో **క్రైం.నెం.427/2009 సెక్షన్ 353, 342, 186 ఐ.పి.సి** కేసులో నిందితులైన వణుకూరు గ్రామానికి చెందిన 1) దివి వెంకట కృష్ణ మూర్తి 2) దివి దనవంతా చార్యులకు ఈ రోజు అనగా ది.04.01.2018న మొదటి మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు వారు నిందితులకు రూ.2,400 జరిమానా విదించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. వరంగల్ జిల్లా సుబేదార్ పోలీస్‌స్టేషన్‌లో ఎ.యస్.ఐ శ్రీ మహమద్ మహబుధీన్ గారు వారి పోలీస్‌స్టేషన్‌లో 498 (ఎ) కేసు నమోదు చేయగా దర్యాప్తు నిమిత్తం ముద్దాయిలను విచారించు నిమిత్తం విజయవాడ వణుకురు రాగా అక్కడ ఉన్నటు వంటి పై నిందితులు ఎ.యస్.ఐ గారి విధులకు ఆటకం పరిచి దుర్భాషలు ఆడగా అంతట ఎ.యస్.ఐ శ్రీ మహమద్ మహబుధీన్ గారు పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ విజయరావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులైన్ వణుకూరు గ్రామానికి చెందిన 1) దివి వెంకట కృష్ణ మూర్తి 2) దివి ధనవంతా చార్యులు నేరం ఒప్పుకున్నందున, ఈ కేసులో సి.యమ్.ఎస్ సహకారంతో, ముద్దాయిలను విచారించి నేరం ఋజువైనందున, మొదటి మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తిగారు ఈ రోజు అనగా ది.04.01.2018న నిందితులకు రూ.2,400 జరిమానా విదించడం జరిగింది.

---xx---